ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 28-10.2025 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వాతావరణ మార్పులను పరిష్కరించడానికి అత్యవసర, నిర్దిష్ట చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైన ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. సీషెల్స్ తో భారత్ తన సంబంధాలను బలపరుచుకుంటుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చెప్పారు.
3. 20వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశం - శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ఘాటిస్తూ కౌలాలంపూర్ డిక్లరేషన్‌ను ఆమోదించింది.
4. మొంథా తుఫాను తీవ్ర తుఫానుగా మారిందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

-------------------

**PRESIDENT-ISA (EARLY)**

వాతావరణ మార్పులను పరిష్కరించడానికి అత్యవసర, నిర్దిష్ట చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైన ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన అంతర్జాతీయ సౌర కూటమి 8వ సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి.... వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి భారత్ కట్టుబడి ఉందని అన్నారు. మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాగరికతలు అనాధిగా సూర్యుడిని జీవం, శక్తికి ప్రధాన వనరుగా భావిస్తారని రాష్ట్రపతి పేర్కొన్నారు.

**BYTE-PRESIDENT**

పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, ISA డైరెక్టర్ జనరల్ ఆశిష్ ఖన్నా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 124 దేశాలకు చెందిన 40 మందికి పైగా మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు.

**NSD**

--------------------

## VP-VISIT CONCLUDED

సీషెల్స్ తో భారత్ తన సంబంధాలకు బలపరుచుకుంటుందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. భారత్, సీషెల్స్ ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించాయి. సీషెల్స్ లో కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనడానికి వెళ్లిన ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ ఉదయం కోయంబత్తూరుకు తిరిగి వచ్చారు. తన పర్యటన సందర్భంగా ఉప రాష్ట్రపతి - అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీ, ఉపాధ్యక్షుడు సెబాస్టియన్ పిళ్లేను కలిశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పర్యటన సందర్భంగా ఉప రాష్ట్రపతి, మారిషస్ ప్రధాన మంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రామ్‌గులంను కూడా కలిశారు.

**NSD**

--------------------

## VAISHNAW ELECTRONICS

భారతదేశ స్మార్ట్ ఫోన్ ఎగుమతులు గత నెలలో రికార్డు స్థాయిలో 1.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. దేశం నుండి ఎగుమతి అయ్యే అన్ని వస్తువులలో ఎలక్ట్రానిక్ వస్తువులు ఇప్పుడు మూడవ స్థానంలో ఉన్నాయని సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ విడి భాగాల తయారీ పరిశ్రమలతో ఈ రంగం వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వైష్ణవ్ పేర్కొన్నారు.

**NSD**

--------------------

**SHIVRAJ- KHARIF PROCUREMENT**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో 15 వేల కోట్ల రూపాయల ధాన్యం సేకరించే ప్రణాళికను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆమోదించారు. ప్రధాన మంత్రి అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్, మంత్రిత్వ శాఖ ఇతర పథకాల కింద జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ అనుమతులు మంజూరు చేశారని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. రైతులు తమ ఉత్పత్తులకు మంచి ఆదాయం వచ్చేలా చేయడానికి ఈ అనుమతులు మంజూరు చేసినట్లు వ్యవసాయ మంత్రి తెలిపారు. తెలంగాణ నుండి 4 వేల 400 మెట్రిక్ టన్నులకు పైగా పెసరపప్పు, 100 శాతం మినపప్పు, 25 శాతం సోయాబీన్ సేకరణకు మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. మహారాష్ట్ర నుండి 33 వేల మెట్రిక్ టన్నుల పెసరపప్పు, 3 లక్షల 25 వేల 680 మెట్రిక్ టన్నుల మినపప్పు, 18 లక్షల 50 వేల 700 మెట్రిక్ టన్నుల సోయాబీన్ సేకరణకు కేంద్రం ఆమోదం తెలిపింది.

**NSD**

--------------------

**KUALA LUMPUR DECLARATION**

20వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశం - శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ఘాటిస్తూ కౌలాలంపూర్ డిక్లరేషన్‌ను ఆమోదించింది. వ్యూహాత్మక సంబంధాలను ప్రోత్సహించడానికి, ప్రాంతీయ, అంతర్జాతీయ వ్యవహారాల్లో పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి ఇతర దేశాలతో సన్నిహిత భాగస్వామ్యాలకు ఈ డిక్లరేషన్ పిలుపునిచ్చింది. ప్రాంతీయ అభివృద్ధి సహకారం, భద్రతా విధానాలు, విపత్తు నిర్వహణ, సమాచారాన్ని మార్పిడి చేసుకోవడం ప్రాముఖ్యతను గురించి ఈ డిక్లరేషన్ ప్రముఖంగా ప్రస్తావించింది.

**NSD**

--------------------

**CYCLONE MONTHA - AP**

మొంథా తుఫాను తీవ్ర తుఫానుగా మారింది. ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి గంటకు 90 నుండి 100 కి.మీ.లకు వేగంతో గాలులు వీస్తున్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ తుఫాను ఈ రాత్రి కాకినాడ సమీపంలో, మచిలీపట్నం, కళింగపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ, కృష్ణ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే భారీ వర్షాలు, ఈదురుగాలులు వీస్తున్నాయి. అనేక రోడ్లు జలమయం అయ్యాయి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కొన్ని లోతట్టు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు 1,400 గ్రామాలు, 44 పట్టణాలు తుఫాను ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది.అధికారులు పలు జిల్లాలకు నారింజ, పసుపు హెచ్చరికలు జారీ చేశారు. విశాఖపట్నం, అనకాపల్లి, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఎరుపు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభావిత జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలకు రెండు రోజులు సెలవులు ప్రకటించారు. పలు రైళ్లు, విమాన సర్వీసులు రద్దు చేశారు. సుమారు 364 పాఠశాలలను పునరావాస కేంద్రాలుగా మార్చారు, ఫిషింగ్, బోటింగ్ కార్యకలాపాలు రేపటి వరకు నిలిపివేశారు.ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఫోన్లు, మొబైల్ టవర్ల ద్వారా నిరంతరాయంగా కమ్యూనికేషన్‌ను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సమాచారం అందించేందుకు గంటకోసారి వాతావరణ బులెటిన్‌లు జారీ చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రితో మాట్లాడి, సహాయ పునరుద్ధరణ చర్యలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**NSD**

--------------------

**MORN. NADDA-CYCLONE**

మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో సహాయ చర్యలలో పాల్గొనాలని బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జెపి నడ్డా పార్టీ కార్యకర్తలను ఆదేశించారు. సహాయక సామాగ్రిని సమర్థవంతంగా పంపిణీ చేయాలని, పరిశుభ్రత పారిశుధ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం

ప్రభావిత ప్రాంతాల్లోని స్థానిక అధికారులతో  సమన్వయం చేసుకోవాలని  నడ్డా చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ప్రజల భద్రత, రక్షణ కోసం ప్రతి బూత్ స్థాయిలో.. పార్టీ కార్యకర్తలను సమీకరించాలని ఆదేశించారు.

**NSD**

--------------------

**PUDDUCHERRY-CYCLONE**

మొంథా తుఫాను ఈరోజు కాకినాడ సమీపంలో తీరాన్ని తాకే అవకాశం ఉన్నందున, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా, యానాం ప్రాంతీయ పరిపాలన శాఖ ఈ మధ్యాహ్నం నుండి మద్యం దుకాణాలు, వాణిజ్య సంస్థలు ఇతర దుకాణాలను మూసివేయాలని ఆదేశించింది. యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ మాట్లాడుతూ, ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కోనేందుకు JCBలు చెట్ల నరికివేత యంత్రాలను మోహరించామని తెలిపారు.

**NSD**

--------------------

**PM- MUMBAI VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబైలో జరుగుతున్న మారిటైమ్ లీడర్స్ సదస్సులో రేపు పాల్గొంటారు. గ్లోబల్ మారిటైమ్ సీఈఓ ఫోరమ్‌కు అధ్యక్షత వహిస్తారు. ఈ సదస్సు ఓడలు, ఓడ రేవులు, షిప్‌బిల్డింగ్, క్రూయిజ్ టూరిజం వంటి విభాగాలలోని ప్రముఖులందరిని ఒక చోట చేర్చుతుంది. ఈ కార్యక్రమంలో 85 దేశాలకు చెందిన లక్ష మందికి పైగా ప్రతినిధులు, 350 మందికి పైగా అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొంటారు.

**NSD**

--------------------

**PM-VBYLD**

దేశ యువత వికసిత్ భారత్ క్విజ్ పోటీలో పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో తోడ్పడేందుకు వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2.0 ఒక గొప్ప అవకాశం అని సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. యువత ఆలోచనలు - వికసిత్  భారత్ నిర్మాణానికి - మార్గం సుగమం చేస్తాయని మోదీ అన్నారు. ఈ నెల 31 వరకు ప్రజలు ఈ క్విజ్‌లో పాల్గొనవచ్చు.

**NSD**

--------------------

GAURAV DP-I 28.10.2025

**PRESIDENT-ISA (EARLY)**

President Droupadi Murmu has stressed on the need to take urgent and concrete steps to address climate change, underlining that it is affecting the entire world. Addressing the 8th session of the International Solar Alliance (ISA) Assembly in New Delhi today, the President highlighted that India is committed to combating climate change and is taking determined steps in this direction. She also mentioned that civilizations in India and across the world have long revered the sun as the ultimate source of life and energy.

**BYTE-PRESIDENT**

New and Renewable Energy Minister Pralhad Joshi and Director General of ISA, Ashish Khanna also grace the event. Around 124 countries and over 40 Ministers across the globe are attending the global event.

**<><>RAHISUDDIEN/PH/PALLAVI/1155 HRS**

GAURAV DP-I
28-10-2025

**VAISHNAW ELECTRONICS**

Union Minister for Electronics and Information Technology Ashwini Vaishnaw today highlighted that India's smartphone exports reached a record 1.8 billion US dollars in the last month. Sharing an article from a national daily in a social media post, the Minister underlined that electronic items have now become the third largest category among all goods exported from the country. Mr Vaishnaw also noted that with electronics component manufacturing taking roots in the country, the sector is expected to generate thousands of new jobs.

**<><>ROHAN/0957 HRS**

TRIPTI:NAVNEET DP-I 28-10-2025

**CYCLONE MONTHA - AP**

Cyclone Montha has intensified into a severe cyclonic storm with wind speeds reaching 90-100 kmph, bringing heavy rains and strong winds along the Andhra Pradesh coast. The storm is expected to make landfall near Kakinada, between Machilipatnam and Kalingapatnam, late tonight.

Heavy rainfall and gusty winds are already pounding Srikakulam, Vizianagaram, Visakhapatnam, Anakapalli, East Godavari, Konaseema, Kakinada, Krishna, Nellore, and Prakasam districts. Several roads have been inundated, disrupting traffic and cutting off access to some low-lying areas. Around 1,400 villages and 44 towns are likely to be affected by the cyclone.

Authorities have placed several districts under orange and yellow alert, with Visakhapatnam, Anakapalle, and West Godavari witnessing the

most severe weather. Schools and colleges in the affected districts have been closed for two days, and train and flight services have been disrupted or cancelled.

The Andhra Pradesh government has activated a 24x7 Real Time Governance Society war-room to coordinate evacuation, rescue, and restoration operations under a zero-casualty mission.

Special attention is being given to pregnant women and lactating mothers, with hospitals kept on alert. About 364 schools have been converted into cyclone shelters, while fishing and boating activities have been suspended until tomorrow.

Chief Minister N. Chandrababu Naidu is personally monitoring the situation and has directed officials to maintain uninterrupted communication through satellite phones and mobile towers. Hourly weather bulletins are being issued to keep the public informed and safe.

Prime Minister Narendra Modi spoke to the Chief Minister and assured full central support for relief and restoration efforts.

**ALLU MURALI/VIJAYAWADA/MAIL/**1047

GAURAV DP-II

28-10-2025

**KUALA LUMPUR DECLARATION**

The 20th East Asia Summit has adopted the Kuala Lumpur Declaration reaffirming commitment to peace and stability. The declaration adopted during the Summit held in Kuala Lumpur. It called for close partnerships with other participating countries to promote strategic trust

and to ensure transparent, predictable, and responsible behaviour in regional and international affairs. The declaration also emphasized the importance of exchanging information on regional development cooperation, security policies, disaster management and discussions on the evolving regional architecture.

**VP-VISIT CONCLUDED**

Vice-President C P Radhakrishnan, who was on a visit to Seychelles to attend the swearing-in ceremony of the newly elected President, Dr Patrick Herminie, returned to Coimbatore this morning. In a statement Ministry of External Affairs said that during his visit, the Vice-President called on President Dr Patrick Herminie and met Vice-President Sebastien Pillay. He underscored the importance that India attaches to its relations with Seychelles under the vision of Mutual and Holistic Advancement for Security and Growth Across Regions (MAHASAGAR) and reiterated India's commitment to the Global South. Discussions during the meetings focused on further strengthening the multifaceted bilateral partnership between India and Seychelles. During the visit, the Vice-President also met the Prime Minister of Mauritius, Dr Navinchandra Ramgoolam. While addressing a community reception attended by members of the Indian diaspora in Seychelles, Mr Radhakrishnan lauded their contributions in deepening the cultural and people-to-people ties between the two nations. The MEA noted that India and Seychelles share common values of democracy and pluralism, and enjoy a close, long-standing, and time-tested partnership. It said that the Government of India is looking forward to work with the new Government of Seychelles under President Dr Patrick Herminie to further strengthen and expand the bilateral relationship.